# ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్‌కు చర్యలు

## కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

మామిళ్లగూడెం, మార్చి 26 : పైలెట్ గ్రామాల్లో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్‌కు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి అధికారులతో సమీక్షించారు. పైలెట్ గ్రామాల్లో ఎంపిక చేసిన 850మంది లబ్ధిదారులతో ఇంటి నిర్మాణానికి ముందు డబ్బులు పెట్టుకోలేని 369మంది నిరుపేదలు ఉంటే మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం అందించాలని నిర్ణయించామన్నారు. వారంరోజుల వ్యవధిలో వీరందరికి రుణాలు అందించేలా డీఆర్‌డీఏ అధికారితో సమన్వయం చేసుకోవాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షించాలని ఆదేశించారు. సమావేశంలో డీఆర్‌వో పద్మశ్రీ, జడ్పీ సీఈవో దీక్షారైనా, డీఆర్‌డీవో సన్యాసయ్య, హౌసింగ్ ఈఈ శ్రీనివాస్, పంచాయతీరాజ్ ఈఈ వెంకటరెడ్డి, డీపీవో ఆశాలత పాల్గొన్నారు.

### మహిళా మార్ట్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలి

మామిళ్లగూడెం, మార్చి 26 : మహిళా మార్ట్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ సూచించారు. బుధవారం కలెక్టర్ సీక్వెల్ రోడ్డులోని మహిళా మార్ట్ ఏర్పాటు చేసే భవనం వద్ద పనులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్ట్ ముందుభాగంలో ఉన్న ఓపెన్ స్పేస్‌లో పార్కింగ్ సౌకర్యం కల్పించాలని, టైల్స్ వేసి రిటైల్ బిజినెస్ కింద ఫుడ్, టీస్టాల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. పరిశుభ్రతను పాటించాలని, మార్ట్‌లో స్వశక్తి సంఘాలతో తయారుచేసిన పదార్థాలు విక్రయించాలని, ఉత్పత్తుల వివరాలు, తయారీ విదానం, విక్రయించే మహిళా గ్రూప్ స్టోరీని డాక్యుమెంట్ చేస్తూ ప్రదర్శించాలని సూచించారు. మార్ట్‌లో బిల్లింగ్

పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ నుంచి వివరాలు సేకరిస్తున్న కలెక్టర్

విధానం, స్టాకింగ్ తదితర అంశాలపై మహిళలకు శిక్షణ అందించాలన్నారు. వ్యాపార దృక్పథంతో లాభాలు వచ్చేవిధంగా నడపాలని సూచించారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో సన్యాసయ్య, అడిషనల్ డీఆర్‌డీవో నూరూద్దీన్, పంచాయతీరాజ్ ఈఈ వెంకటరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

### రిక్కాబజార్ టెన్త్ కేంద్రం తనిఖీ

ఖమ్మం అర్బన్, మార్చి 26 : ఖమ్మం నగరంలోని రిక్కాబజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదో తరగతి పరీక్షలను బుధవారం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ తనిఖీ చేశారు. గణితం పరీక్షకు 250 మందికి నూరుశాతం విద్యార్థులు హాజరయ్యారని, కేంద్రాల్లోకి అనుమతించే సమయంలో విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నట్లు కలెక్టర్‌కు వివరించారు. కేంద్రంలో ప్రతి గదిలో గోడ గడియారం ఏర్పాటు చేసిన చీఫ్ సూపరిండెంట్ కట్టా శేఖర్‌ను అభినందించారు. కార్యక్రమంలో డిపార్ట్‌మెంట్ ఆఫీసర్ ఎన్.శ్రీనివాసచారి, సిట్టింగ్ స్క్వాడ్ సురేందర్, ఎంపీహెచ్ఏ శ్రీనివాస్ ఉన్నారు.

**29మంది గైర్హాజర్..**

పదో తరగతి పరీక్షల్లో భాగంగా బుధవారం జరిగిన పరీక్షల్లో 29మంది గైర్హాజరైనట్లు డీఈవో సోమశేఖరశర్మ తెలిపారు. మొత్తం 16,417 మందికి 16,388 మంది హాజరయ్యారు. కలెక్టర్ ఒక కేంద్రాన్ని, జిల్లా అబ్జర్వర్ ఎస్.విజయలక్ష్మిబాయి రెండు కేంద్రాలు, డీఈవో 6 కేంద్రాలు, ఏసీ రెండు కేంద్రాలు, ఫ్లయింగ్ స్క్వాడ్స్ 36 కేంద్రాలను తనిఖీ చేశారు.

## నేడు బార్ అసోసియేషన్ ఎన్నికలు

ఖమ్మం లీగల్, మార్చి 26 : ఖమ్మంజిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికలకు రంగం సిద్ధమైంది. జిల్లా కోర్టులోని బార్ అసోసియేషన్ హాలులో బుధవారం పోలింగ్ నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిచేశారు. మొత్తం న్యాయవాద ఓటర్లు 816 మంది ఉన్నారు. విజయం కోసం అభ్యర్థులు హోరాహోరీగా ప్రచారం నిర్వహిస్తుండడంతో గెలుపోటములపై ఉత్కంఠ నెలకొంది. ఏప్రిల్ మూడోవారంలో న్యాయవాద సొసైటీ ఎన్నికలు ఉండడంతో రసవత్తరంగా మారాయి. అధ్యక్ష పదవికి సుగ్గల వెంకటేశ్వరరావుగుప్తా, తొండపు వెంకటేశ్వరరావు, ఎ.విజయరాఘవ, ఉపాధ్యక్ష పదవికి ఎస్‌కే జానీమియా, మల్లెం రవిప్రసాద్, మోతుకూరి విజయశాంతి, ప్రధాన కార్యదర్శి పదవికి గద్దల దిలీప్‌కుమార్, తెల్లాకుల రమేష్‌బాబు, గ్రంథాలయ కార్యదర్శి పదవికి దేవరకొండ కళ్యాణి, సింగారపు రాంబాబు, క్రీడల కార్యదర్శి పదవికి కేవీవీ లక్ష్మి, ధరావత్ రాందాస్‌నాయక్ పోటీ పడుతున్నారు. మూడు పదవులు ఏకగ్రీవమయ్యాయి. న్యాయవాద ఓటర్లు తమ ఐడీకార్డును తప్పనిసరిగా తీసుకురావాలని ఎన్నికల అధికారి సర్వదేవభట్ల సోమశేఖరశర్మ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 10 నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్, ఆ వెంటనే ఫలితాలను వెల్లడించనున్నట్లు పేర్కొన్నారు.

## 'బీసీ గురుకుల సీట్ల భర్తీకి దరఖాస్తులు'

మధిర, మార్చి 26: బీసీ గురుకులంలో(ఇంగ్లిష్ మీడియం)లోని 6, 7, 8, 9 తరగతుల్లో మిగిలిపోయిన (బ్యాక్‌లాగ్) సీట్ల భర్తీ కోసం విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కృష్ణాపురం ఎంజేపీటీబీసీ గురుకుల బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.శ్రావణి బుధవారం తెలిపారు. 2025-26 విద్యాసంవత్సరంలో భర్తీ చేయనున్న ఈ సీట్ల కోసం మార్చి 31లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆసక్తి గల విద్యార్థులు బోనఫైడ్ సర్టిఫికెట్, ఆధార్‌కార్డు, అభ్యర్థి ఫొటో, సంతకం, ఫోన్‌నెంబర్, ఈ-మెయిల్ ఐడీ, కుల ధ్రువీకరణపత్రం, ఆదాయ ధ్రువీకరణపత్రం వంటి ఆధారాలతో https://mjptbcadmissions.org/ అనే వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## 1 నుంచి ధాన్యం కొనుగోళ్లు: డీఏవో

తిరుమలాయపాలెం, మార్చి 26 : వచ్చే ఏప్రిల్ 1 నుంచి మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు డీఏవో దనసరి పుల్లయ్య తెలిపారు. మండలంలోని దమ్మాయిగూడెం, ఏలువారిగూడెం, బీరోలు గ్రామాల్లో బుధవారం పర్యటించిన ఆయన.. వ్యవసాయాధికారులతో కలిసి వరి పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ.. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించుకోవాలని సూచించారు. వ్యవసాయాధికారులు సరిత, నారెడ్డి సీతారామిరెడ్డి పాల్గొన్నారు.

## బాలుడికి 'కందాళ' పరామర్శ

బాలుడిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి

కూసుమంచి, మార్చి 26 : కూసుమంచి మండలంలోని చేగొమ్మ పీఏసీఎస్ అధ్యక్షుడు, బీఆర్ఎస్ నాయకుడు బడేటి శ్రీను మనవడి ఆరోగ్యం బాగలేకపోవడంతో అతడు హైదరాబాద్ క్యాన్సర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి బుధవారం ఆ ఆసుపత్రికి వెళ్లి సదరు బాలుణ్ని పరామర్శించారు. బాలుడి ఆరోగ్యం గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అతడికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. నాయకుల మల్లిడి వెంటకటేశ్వర్లు, ఊడుగు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## 'లింగాల' పర్యటన.. పలువురికి పరామర్శ

నివాళులర్పిస్తున్న జడ్పీ మాజీ వైర్మన్ లింగాల కమల్‌రాజు

మధిర, మార్చి 26 : మధిర మండలంలోని ఆత్కూరు గ్రామంలో జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు బుధవారం పర్యటించారు. పలు కుటుంబాలను పరామర్శించారు. సర్పంచ్ అంకె అప్పారావు మాతృమూర్తి, పట్టణంలోని కృష్ణసూరి అత్త ఇటీవల మృతిచెందారు. వారి భౌతికకాయాలను కమల్‌రాజు సహా బీఆర్ఎస్ నాయకులు సందర్శించారు. పూలమాలలతో నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిఆపరు. బీఆర్ఎస్ నాయకులు చిత్తారు నాగేశ్వరరావు, రావూరి శ్రీనివాసరావు, పల్లబోతుల వెంకటేశ్వరరావు, బొగ్గుల భాస్కర్‌రెడ్డి, అప్పారావు, కటికల సత్యనారాయణరెడ్డి, ఉమామహేశ్వరరెడ్డి, ఇందిర, అబ్బూరి రామన్, కోటేశ్వరరావు, సైదా తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ స్పాట్‌కి చేరుతున్న సమాధాన పత్రాలు

### ఆర్డర్స్ సిద్ధం చేస్తున్న అధికారులు

ఖమ్మం అర్బన్, మార్చి 26 : పదో తరగతి సమాధాన పత్రాల మూల్యాంకనం నిర్వహించేందుకు ఖమ్మం నగరంలోని సెయింట్ జోసెఫ్ పాఠశాలను ఎంపిక చేశారు. వాల్యుయేషన్‌కు అనుగుణంగా విద్యాశాఖాధికారులు గదులను సిద్ధం చేస్తున్నారు. దీనిలో భాగంగా బుధవారం స్పాట్‌కు ఇతర జిల్లాలకు చెందిన సమాధాన పత్రాలు చేరాయి. ఏప్రిల్ 7వ తేదీ నుంచి స్పాట్ ప్రారంభంకానుంది. స్ట్రాంగ్ రూమ్‌లో రోజు వచ్చే సమాధాన పత్రాలను పోలీసు బందోబస్తు మధ్య భద్రపరుస్తున్నారు. సమాధాన పత్రాలు మూల్యాంకనం చేసేందుకు ఏఈలు, సీఈలు, స్క్రూటినైజర్‌లను గుర్తించి ఆర్డర్స్ ఇచ్చే పనిలో పరీక్షల విభాగం అధికారులు నిమగ్నమయ్యారు. బుధవారం స్పాట్ నిర్వహించే స్కూల్‌ని డీఈవో సోమశేఖరశర్మ, ఏసీ రమేష్ పరిశీలించారు.

## 'రైతుకు కొత్త స్పేర్ ఇవ్వాలి'

ఖమ్మం లీగల్, మార్చి 26 : తల్లాడ మండలం పాత మిట్టపల్లి గ్రామానికి చెందిన రైతు మువ్వా కృష్ణార్జున్‌రావుకు కొత్త స్పేర్ ఇవ్వాలని, రూ.10 వేలు నష్టపరిహారం కింద చెల్లించాలని ఖమ్మం వినియోగదారుల ఫోరం తీర్పు చెప్పింది. వివరాల్లోకెళ్తే.. కృష్ణార్జున్‌రావు తన పొలంలో పురుగుమందులను కొట్టడానికి జూలై 1, 2024న ట్రాక్టర్ మౌంటెండ్ స్పేర్ 500 లీటర్ల ట్యాంకు(పీస్ బ్రాండు)ను రూ.70 వేలకు సిగ్నటరీ కంపెనీ డీలర్ వద్ద కొనుగోలు చేశాడు. కొన్నదగ్గర నుంచి అది మంచిగా పని చేయకపోవడంతో కంపెనీని సంప్రదించగా వారు రిపేరు చేయగా మళ్లీ అది పని చేయకపోవడం, పంటలకు సరియైన సమయంలో మందులు కొట్టకపోవడంతో రైతు తీవ్రంగా నష్టపోయాడు. దీంతో న్యాయవాదులు మువ్వా నాగేశ్వరరావు, టి.రమేష్‌బాబు ద్వారా ఖమ్మం వినియోగదారుల ఫోరంను ఆశ్రయించాడు. ఇరుపక్షాల వాదనలు విన్న ఫోరం మెంబర్‌లు వి.మాధవిలత, వి.లలిత రైతుకు కొత్త స్పేర్ ఇవ్వాలని తీర్పుచెప్పారు.

## రోడ్డు ప్రమాదంలో యువకునికి తీవ్రగాయాలు

కారేపల్లి, మార్చి 26: రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని పోలంపల్లికి చెందిన ఈసం వినీత్(28) తమ బంధువుల మోటార్‌సైకిల్‌తో కారేపల్లి వెళ్తున్నాడు. బస్టాండ్ వైపు నుంచి సినిమాహాల్ సెంటర్‌కు వెళ్తుండగా ఎదురుగా రాంగ్ రూట్‌లో కంకర లోడుతో వస్తున్న లారీ బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వినీత్‌కు తీవ్ర గాయాలు కాగా స్థానికులు కారేపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం 108 సహాయంతో ఖమ్మం ఆసుపత్రికి తరలించారు.

## ముగిసిన ఉర్సు ఉత్సవాలు

ఖమ్మం, మార్చి 26 : ఖమ్మం నగరంలోని శుక్రవారపేటలోని హజరత్ సయ్యద్ పీర్ గైబ్ షా వలి బాబా ఉర్సు ఉత్సవాలు బుధవారం అంగరంగ వైభవంగా ముగిశాయి. ఆనవాయితీ ప్రకారం తుమ్మలగడ్డలోని, దర్గా సేవకుడు తాజ్ బాబా ఇంటి నుంచి ఊరేగింపు మొదలై తుమ్మలగడ్డ మసీదు, మోమినాన్ స్కూల్, శుక్రవారపేట సెంటర్, రిక్కబజార్ సెంటర్, శివాలయం మీదుగా దర్గాకు చేరింది. ఉత్సవాలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి తాజ్‌బాబా ధన్యవాదాలు తెలిపారు.

## జాతీయస్థాయి వర్క్‌షాపులో డైట్ ప్రిన్సిపాల్

ఖమ్మం అర్బన్, మార్చి 26 : న్యూఢిల్లీలో నీతిఆయోగ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన జాతీయస్థాయి వర్క్‌షాపులో ఖమ్మం డైట్ కళాశాల ప్రిన్సిపాల్ సామినేని సత్యనారాయణ పాల్గొన్నారు. రాష్ట్రం నుంచి మూడు జిల్లాలకు డైట్ కరీంనగర్, నల్గొండ, ఖమ్మం ప్రిన్సిపాల్స్ హాజరయ్యారు. టీచర్ ఎడ్యుకేషన్ అనే అంశంపై వర్క్‌షాపు నిర్వహించారు. మారుతున్న పరిస్థితుల్లో టీచర్ నిత్య విద్యార్థిగా ఉండేందుకు ఎలా ఉండాలో వివరించారు.

## డైరీ ఆవిష్కరణ

ఖమ్మం అర్బన్, మార్చి 26 : తెలంగాణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్ సంఘం డైరీని బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ పద్మావతి, జాకీరుల్లా, చిన్నప్పయ్య, జాన్‌మిల్టన్, మాధవరావు, రవికుమార్ పాల్గొన్నారు.

## పాస్టర్ల ర్యాలీ

రఘునాథపాలెం, మార్చి 26 : ఆంధ్రప్రదేశ్‌లో పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతిపై విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఖమ్మం జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షుడు మంద సంజీవరావు ప్రభుత్వాన్ని కోరారు. ప్రవీణ్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ బుధవారం ఖమ్మం నగరంలో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. క్రైస్తవులపై దాడులను అరికట్టాలని ఏపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహాసేన జిల్లా ప్రధాన కార్యదర్శి పసలపూడి రమేశ్, ఇమ్మానియేలు, సురేశ్, జాన్‌వెస్లీ, అభిషేక్, జగన్, దానియేలు, విల్సన్, యేసయ్య, శరత్‌పాల్, రవికిరణ్, డేవిడ్ పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
CHANGE OF NAME
★I, VATEP SATYAM CHANGED MY NAME AS VATTEPU SATYAM S/O VATEP ADAM R/O H.NO. 5-40/3, SANJAYNAGAR, LAXMIDEVIPALLI, KOTHAGUDEM -507101, BHADRADRI KOTHAGUDEM DIST.TG.
Kmm
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

# 'మా ఇంటి మణిదీపం'

## ఆడపిల్లల తల్లిదండ్రులకు అధికారుల సత్కారం

ఎర్రుపాలెం/ ఖమ్మం రూరల్/ తిరుమలాయపాలెం/ ముదిగొండ/ మధిర/ బోకనల్లు(చింతకాని), మార్చి 26: ఇంటికి దీపం ఆడపిల్లేనని, వారు పురుషులతో పోటీపడీ అన్ని రంగాల్లో రాణిస్తారని, అందుకే వారిని ప్రోత్సహించాలని పేర్కొంటూ ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఇటీవల ఓ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇకనుంచి ఆడపిల్లలకు జన్మనిచ్చే తల్లిదండ్రుల వద్దకు వెళ్లి స్వీట్ బాక్సులు అందించాలని, ఆడపిల్లలను ఉన్నత చదువులు చదివించేలా, వారు అన్ని రంగాల్లో రాణించేలా ప్రోత్సహించాలని సంకల్పించారు. ఇందుకోసం 'మా ఇంటి మణిదీపం' అనే సరికొత్త కార్యక్రమానికి బీజం వేశారు. ఇందులో భాగంగా ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం, ఎర్రుపాలెం, ముదిగొండ మండలాల్లో ఈ మార్చి నెలలో జన్మించిన ఆడపిల్లలను, వారికి జన్మనిచ్చిన తల్లిదండ్రులను గుర్తించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం సంబంధిత అధికారులు ఆయా ఆడపిల్లల ఇళ్లకు వెళ్లారు. అప్పటికే స్థానిక సిబ్బంది ఆడపిల్లల ఇళ్లను అలంకరించారు. మామిడి తోరణాలు, బెలూన్లు, ముగ్గులతో తీర్చిదిద్దారు. స్థానిక సిబ్బంది, ఆడపిల్లల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కలిసి అధికారులకు స్వాగతం పలికారు. అనంతరం ఆడపిల్లకు జన్మనిచ్చిన తల్లిదండ్రులను, కుటుంబ సభ్యులను అధికారులు పుష్పగుచ్ఛాలు, శాలువాలతో సత్కరించారు. పూలు, పండ్లు, స్వీట్ బాక్సులు అందజేసి చిన్నారులను ఆశీర్వదించారు. ఎర్రుపాలెం మండలం చొప్పకట్లపాలంలో శివరామకృష్ణ - భావని దంపతులను జడ్పీ సీఈవో దీక్షారైనా, ప్రత్యేక అధికారి అబ్దుల్‌అలీం, ఏదులాపురం మున్సిపాలిటీ గుదిమళ్లలో పేరం దివ్య - ఉదయ్‌కిరణ్ దంపతులను ఎంపీడీవో కుమార్, స్పెషల్ ఆఫీసర్ జ్యోతి, తిరుమలాయపాలెం మండలం కేశ్వాపురంలో కోతుల అనిల్ - శిరీష దంపతులను ప్రత్యేకాధికారి ధనసరి పుల్లయ్య, ఎంపీడీవో శిలార్ సాహెబ్ తదితరులు సన్మానించారు. ముదిగొండ మండలం వల్లభి గ్రామంలోని మౌనిక- కృష్ణ దంపతులను స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి, ఎంపీడీవో శ్రీధర్‌స్వామి తదితరులు సన్మానించారు. మధిర, చింతకాని మండలాల్లో కూడా దంపతులను సన్మానించారు.

ఎర్రుపాలెంలో శివరామకృష్ణ - భావని దంపతులను సత్కరిస్తున్న జడ్పీ సీఈవో దీక్షా రైనా

### 'విద్యార్థుల క్రమశిక్షణ బాధ్యత ఉపాధ్యాయులదే..'

కారేపల్లి, మార్చి 26: విద్యార్థులకు విద్యాబుద్ధులతో పాటు క్రమశిక్షణ నేర్పించడం కూడా ఉపాధ్యాయుల బాధ్యతేనని అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ అన్నారు. సింగరేణి మండల పరిధిలోని రేలకాయలపల్లిలోని సమీకృత గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను బుధవారం ఆమె సందర్శించారు. విద్యార్థులు ధరించిన దుస్తులు, హెయిర్ కటింగ్, వ్యక్తిగత పరిశుభ్రత పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ బోధన ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుడు, వార్డెన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు.

### రైతులను విస్మరించిన ప్రభుత్వం

ఖమ్మం కమాన్‌బజార్, మార్చి 26 : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతులను పూర్తిగా విస్మరించిందని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు పోతినేని సువర్ణన్ విమర్శించారు. బుధవారం ఖమ్మంలోని సుందరయ్య భవన్‌లో ఆ పార్టీ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. రైతులను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అవేదన వ్యక్తంచేశారు. సమావేశంలో నాగేశ్వరరావు, రమేష్, వెంకటేశ్వరరావు, వీరభద్రం పాల్గొన్నారు.

### విద్యార్థులకు పుస్తకాలు అందజేత

కొణిజర్ల, మార్చి 26: మండలంలోని చిన్నగోపతి గ్రామంలో వాసిక్ ఫౌండేషన్, శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో కాంపిటేటివ్ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు పంచాయతీ సెక్రటరీ పొన్నగంటి జ్యోతి చేతుల మీదుగా పుస్తకాలను ఉచితంగా అందజేశారు. నరేష్, భాస్కర్‌రెడ్డి, భద్రయ్య, విజయరాజు పాల్గొన్నారు.

### ఉపాధి పనుల్లో వెలుగు చూసిన అక్రమాలు

కారేపల్లి, మార్చి 26: ఉపాధిహామీ పనుల్లో నిధులు పక్కదారి పట్టాయని, రికార్డుల్లో మొక్కల పెంపకంపై బిల్లులు పెద్ద మొత్తంలో స్వాహా చేసినట్టు ఉపాధి హామీ సామాజిక తనిఖీల్లో బట్టబయలైంది. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మంగళ, బుధవారాల్లో ఉపాధి హామీ పనులపై నిర్వహిస్తున్న సామాజిక తనిఖీ ప్రజావేదికలో అవినీతి బయటపడింది. మండల వ్యాప్తంగా రూ.2,36,237 దుర్వినియోగం చేసినట్లు తేలింది. దీంతో లక్షా 15 వేల రూపాయలు జరిమాన, లక్షా ఇరవై ఒక్క వేలు రికవరీ, పంచాయతీరాజ్‌శాఖకు సంబంధించి రూ.15,532 రికవరీకి అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

### హామీలు మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం

పెనుబల్లి, మార్చి 26: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అధికారం చేపట్టిన తర్వాత మరచారని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు చలమాల విఠల్‌రావు అరోపించారు. బుధవారం మండలంలోని వీ.ఎం.బంజరలో చలమాల సూర్యనారాయణ భవనంలో జరిగిన కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏడాది దాటినా ఆరు గ్యారెంటీలు సక్రమంగా అమలు చేయడంలో రేవంత్ సర్కారు పూర్తిగా విఫలమైందన్నారు. హామీలను అమలుచేసే వరకు పోరాటాలు చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

### స్కూల్ యూనిఫాం క్లాత్ అందజేత

సత్తుపల్లిటౌన్, మార్చి 26: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించిన యూనిఫాం సిద్ధం చేసేందుకు ఎంఈవో రాజేశ్వరరావు బుధవారం స్థానిక మండల వనరుల కేంద్రంలో స్వయం సహాయక సంఘాలకు క్లాత్ అందజేశారు. మండలంలోని 61 పాఠశాలలకు 3386 మంది విద్యార్థులకు సంబంధించిన 6123 మీటర్ల యూనిఫాం క్లాత్ ప్రభుత్వం నుంచి సరఫరా అయింది.

### బియ్యం వితరణ

సత్తుపల్లిటౌన్, మార్చి 26: సత్తుపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో(జేవీఆర్) మధ్యాహ్న భోజనం కోసం సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, విజయ్‌కుమార్ బుధవారం 5 క్వింటాల సన్నబియ్యాన్ని వితరణ చేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.గోపి, మధ్యాహ్న భోజన కమిటీ సభ్యులకు బియ్యాన్ని అందజేశారు.

### జేవీఆర్ఓసీ మైనింగ్ స్టాఫ్ ఇన్‌చార్జిగా ఖాజామొయినుద్దీన్

సత్తుపల్లిటౌన్, మార్చి 26: ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రంజాన్ సత్తుపల్లి సింగరేణి జేవీఆర్ ఓపెన్ కాస్ట్‌లో ఐఎన్‌టీయూసీ మైనింగ్ స్టాఫ్ ఇన్‌చార్జిగా కాజా మొయినుద్దీన్‌ను నియమిస్తూ నియామకపత్రాన్ని అందజేశారు. నాయకులకు మెయినుద్దీన్ కృతజ్ఞతలు తెలిపారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

సత్తుపల్లిటౌన్, మార్చి 26: మండలంలో వరి కోతలు ప్రారంభమైన నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని మండల ప్రత్యేక అధికారి టీ.సునీల్‌కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం ధాన్యం కొనుగోలు అంశంపై మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ యోగేశ్వరరావు, వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.

### లబ్ధిదారులను ఆదుకోవాలి

రఘునాథపాలెం, మార్చి 26 : మండల పరిధి శివాయిగూడెం కొత్త కాలనీలో ఇళ్ల పట్టాలు పొందిన పేదలను ఆదుకోవాలని సీపీఎం ప్రతినిధి బృందం బుధవారం ఖమ్మం ఆర్డీవో నర్సింహారావును కలిసింది. కాలనీలో 900మంది పేదలకు ఇచ్చిన ఇండ్ల వెనక్కి తీసుకోకుండా తిరిగి వారికే అప్పగించాలని కోరారు.

### కలెక్టర్‌కు టీడబ్ల్యూజేఎఫ్ ఫిర్యాదు

రఘునాథపాలెం, మార్చి 26 : ఖమ్మం ప్రెస్ క్లబ్ నిర్వహణ నిబంధనలకు విరుద్ధంగా సాగుతోందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) బుధవారం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌కు ఫిర్యాదు చేసింది. ఐడీవోసీలో కలెక్టర్‌ను కలిసిన సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ లెక్కా పత్రాలు లేకుండా.. ఆడిటింగ్ జరపకుండా ప్రెస్‌క్లబ్‌ను అడ్డగోలు వేదికగా మార్చారని వివరించారు. వినతిపత్రం ఇచ్చినవారిలో శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్లు, ఖదీర్, సాగర్, శ్రీనివాస్, మాధవరావు, రవికిరణ్, జానీపాషా ఉన్నారు.

### టెన్త్ పరీక్షా కేంద్రం పరిశీలన

ఎర్రుపాలెం, మార్చి 26 : ఎర్రుపాలెం కేజీబీవీ పాఠశాలలో జరుగుతున్న పదోతరగతి పరీక్షా కేంద్రాన్ని డీఈవో సోమశేఖరశర్మ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి కష్టపడి చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని సూచించారు. అనంతరం పాఠశాలలో పెండింగ్‌లో ఉన్న నిర్మాణ పనులను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

### 'బాలల హక్కులకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు'

బోనకల్లు, మార్చి 26: బాలల హక్కులకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని మధిర అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కే.చంద్రం, బోనకల్లు తహసీల్దార్